క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


హోమంలో పాల్గొన్న జంటలు

తాంసి: మండలంలోని కప్పర్ల శ్రీరామాలయం మొదటి వార్షికోత్సవాన్ని శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ పూజారి విశాల్ మంత్రోచ్చరణల మధ్య ఉదయం హోరతితో పాటు నవగ్రహ పూజ, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

కందుల కొనుగోళ్లు పెంచాలి


వినతిపత్రం అందజేస్తున్న ముఖడే ఉత్తం

ఇంద్రవెల్లి: కందుల కొనుగోలు కేంద్రాల్లో ఎకరానికి 8 క్వింటాళ్ల కొనుగోళ్లను పెంచాలని ఇంద్రవెల్లి ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మార్కెటింగ్ కార్యాలయాన్ని సందర్శించి మార్కెటింగ్ ఎండీ ప్రవీణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎకరానికి 3 క్వింటాళ్ల పరిమితి ఉండడంతో మిగిత కందులు ఎక్కడ అమ్మాలో అని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

'బీజేపీ అభ్యర్థి గెలిపించండి'


మాట్లాడుతున్న నాయకులు

బోథ్: బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. శనివారం బోథ్ మండల కేంద్రంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులతో ప్రచారం నిర్వహించారు. అంజిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఆయన వెంట బీజేపీ మండల కన్వీనర్ రవీందర్, తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల


విడుదల చేస్తున్న ఎంపీడీవో రాజ్‌వీర్

నేరడిగొండ: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి శనివారం ఎంపీడీవో రాజ్‌వీర్ పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేశారు. మండలంలో 32 గ్రామ పంచాయతీల పరిధిలో 8 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపీటీసీల పరిధిలో 24,046 ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ రద్దు

నేరడిగొండ: నేరడిగొండ మండల ఎమ్మార్పీఎస్ మండల కమిటీని రద్దు చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాలు పాటించకుండా ఉద్యమ లక్ష్యానికి విరుద్ధంగా వ్యవహరించిన మండల అధ్యక్షుడిని శాశ్వతంగా బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో జాతి కోసం నిస్వార్థంగా పనిచేయాలన్నారు.


వివేకానంద పాఠశాలలో..


పూజలు చేస్తున్న లంబాడా నాయకులు


జయంతిలో పాల్గొన్న నాయకులు


నృత్యం చేస్తున్న మహిళలు

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

- జెండా ఆవిష్కరణ
- ప్రత్యేక పూజలు చేసిన లంబాడాలు


పూజలు చేస్తున్న లంబాడాలు


శోభాయాత్రలో పాల్గొన్న బంజారాలు

గుడిహత్నూర్: బంజారా ఆరాధ్య గురువు శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సేవాలాల్ గద్దె వద్ద జెండా ఆవిష్కరించి పూజలు చేశారు. అనంతరం మహిళలు, యువకులు బంజారా పాటలపై నృత్యం చేశారు. సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రామారావ్, జాదవ్ భీంరావ్ నాయక్, భిక్కు, ఆడే రాజేశ్వర్, ఆడే శీలా, రవినాయక్, జాదవ్ రమేశ్ పాల్గొన్నారు.

బోథ్: సొనాల మండల కేంద్రంలోని వివేకానంద జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ సూచించిన మార్గంలో నడవాలన్నారు. మద్యం సేవించడం, దొంగతనాలు, పేద వారిని బాధ పెట్టడం చేయకూడదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌లు కృష్ణ చైతన్య, ఇస్తారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బేల: లంబాడా సంఘం ఆధ్వర్యంలో శనివారం సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ కమ్యూనిటీ హాల్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ సవాపురే విలాస్, నాక్లే రాందాస్, సతీశ్ పవార్, రాథోడ్ గణేష్, రాథోడ్ రోహిదాస్, చరణ్, సీతరాం పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలో శనివారం సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెండా ఆవిష్కరించి, భోగ్ భండార్ నిర్వహించారు. సేవాలాల్ అడుగుజాడల్లో నడవాలన్నారు. జయంతి సందర్భంగా బంజారా సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధారవత్ నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాథోడ్ అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ధారవత్ వినంత్‌రావు, ఉపాధ్యక్షుడిగా చౌహాన్ సాయిరాం, భాను, రాథోడ్ సంతోష్, అజయ్ రాథోడ్‌ను ఎన్నుకున్నారు.

ఇంద్రవెల్లి: మండలంలోని లంబాడితండాలో జాదవ్ శేశేరావ్‌నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ స్మారక జెండా ఆవిష్కరించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బంజారా సంప్రదాయం ప్రకారం భోగ్ పూజలు చేశారు. ప్రతిఒక్కరూ శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాథోడ్ సంజీవ్‌నాయక్, రాథోడ్ మోహన్‌నాయక్, జాదవ్ ఫిరాజీ, రాథోడ్ రవి, రాథోడ్ మారుతి, దుద్‌రామ్ పాల్గొన్నారు.

నార్నూర్: నార్నూర్, గాదిగూడ మండలాల్లో సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజులగూడ, మండల కేంద్రంలోని దుర్గానగర్ కాలనీలో బాలికల ఆశ్రమ పాఠశాల, ఈఎంఆర్ఎస్ పాఠశాలలో సేవాలాల్ ఉత్సవాలు జరుపుకున్నారు. రాజులగూడ గ్రామంలో గ్రామపెద్ద నాయక్ రాథోడ్ డిగాంబర్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీరాం జాదవ్, జేఏసీ నాయకుడు నారాయన్, మాజీ సర్పంచ్ రాథోడ్ సావీందర్, నార్నూర్‌లో మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్ భోగ్ బండారో పూజలో పాల్గొన్నారు. గాదిగూడ మండలంలోని తోయగూడ, ఖాండో, బోడ్డిగూడ గ్రామాల్లో జెండా ఆవిష్కరించి, భోగ్ బండారో పూజ చేశారు.

ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిలో పాల్గొన్నారు. నిత్యం దైవనామస్మరణతో గ్రామాల్లో ఆధ్యాత్మికత నెలకొంటుందన్నారు. యువత భక్తిమార్గం వైపు పయనించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మహేందర్, కరణ్, బాబులాల్, సురేందర్, లింబాజీ పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

'సమష్టిగా పని చేస్తేనే విజయం'


మాట్లాడుతున్న ఆత్రం సుగుణ

నార్నూర్: కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తే ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించవచ్చని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించటమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అన్నివర్గాల హామీలు నెరవేర్చడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకండే దేవరావ్, షేక్ నషీర్, మారుతి, కరీం ఖాన్, జాకిరుల్ల, గజానన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా మొరం తవ్వకాలు


మొరం తవ్వుతున్న దృశ్యం

బోథ్: మండలంలోని కరత్వాడ ప్రాజెక్టు వద్ద వరద రాకుండా కట్టిన కట్ట వద్ద కొంత మంది మొరం తవ్వకాలు చేపడుతున్నారు. దీంతో కట్ట పరిమాణం పూర్తిగా తగ్గిపోయింది. ప్రాజెక్టు నీరు నిండినప్పుడు వరద కాలువ ద్వారా బయటకు వెళ్తుంది. కట్టను మొరం మాఫియా తవ్వడంతో నీరు రైతుల చేలల్లోకి వెళ్లే అవకాశం ఉంది. కరత్వాడ గ్రామ పంచాయతీ కార్యదర్శికి, మండల అధికారులకు చెప్పినా వారు స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

'నోటీసులు ఇవ్వడం సరికాదు'

ఇచ్చోడ: ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసిస్తున్న గిరిజనేతరుల ఇంటి నిర్మాణాలపై కొంత మంది తమ వ్యక్తిగత అవసరాల కోసం ఆర్‌టీఐ పేరుతో నోటీసులు ఇవ్వడం సరికాదని మేడిగూడ రాయి సెంటర్ సార్ మేడి మెస్రం ప్రభు అన్నారు. శనివారం మేడిగూడ రాయిసెంటర్‌లో 33 గ్రామాల పటేళ్లు, దేవారీలు, మహజన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలు విషయలపై ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇచ్చోడ నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల ఆస్తులకు రక్షణ కల్పిస్తామన్నారు. అదే విధంగా గిరిజనేతరుల ఆస్తుల జోలికి రామని స్పష్టం చేశారు. ఇట్టి విషయంపై త్వరలో కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సార్‌మేడిలు, పటేళ్లు, దేవారి, మహజన్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆదివాసీ సంఘాల నాయకులు

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

నేరడిగొండ: విద్యార్థినులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్‌ఈవో పవార్ రవీందర్ అన్నారు. శనివారం మండలంలోని లఖంపూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులను పరీక్షించి రక్త నమూనాలు సేకరించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని, తరగతి గదులు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, లలిత, జయమ్మ పాల్గొన్నారు.


విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

హనుమాన్ చాలీసా పారాయణం

బోథ్: సొనాల మండల కేంద్రంలోని రాయాలయంలో హిందూ ధర్మ జాగరణ మండలి ఆధ్వర్యంలో ప్రతీ శనివారం నిర్వహిస్తున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగుతోంది. మండలి సభ్యులు, చిన్నారులు శనివారం హనుమాన్ చాలీసా పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏకాగ్రత, ఆధ్మాత్మిక భావాలు, ధైర్యం, తేజస్సు మొదలైన గుణాలు పెంపొందుతాయని హిందూ ధర్మ జాగరణ మండలి సభ్యులు తెలిపారు.


పాల్గొన్న సభ్యులు, చిన్నారులు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి


అవగాహన కల్పిస్తున్న సంతోష్ పటేల్

బోథ్: విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత ఉండాలని పార్డి(బి) ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేడం చందన్ అన్నారు. శనివారం పాఠశాల విద్యార్థులకు ఆర్‌బీఐ సహకారంతో ఆర్థిక అక్షరాస్యత సంస్థ ఆధర్యంలో అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలు, అకౌంట్ వివరాలు, ఇన్సూరెన్స్, పొదుపు వల్ల కలిగే లాభాలను ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో సంస్థ కౌన్సిలర్లు సంతోష్ పటేల్, పెందుర్ దంజీ, అరవింద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సంత్ నరహరి మహరాజ్ పుణ్యతిథి


పుణ్యతిథిలో పాల్గొన్న మహిళలు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని విఠలేశ్వర్ ఆలయంలో శనివారం సంత్ నరహరి మహరాజ్ పుణ్యతిథిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సంత్ నరహరి మహరాజ్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, సంతోష్, గోవిందు, బాలాజీ, రామేశ్వర్, రాజ్‌కుమార్, సురేశ్ పాల్గొన్నారు.

ముస్తాబైన ఆలయం

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్‌కాలనీలో ముత్యాల పోచమ్మ ఆలయం 19వ వార్షికోత్సవానికి ముస్తాబవుతోంది. ఈనెల 20న మహా గణపతి సహిత గౌరీపూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, రుద్ర సహిత చండీయాగం, మహా పూర్ణాహుతి, అమ్మవారి విశ్వరూప దర్శనం, మహా నైవేద్యంతోపాటు బోనాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: క్రీడల్లో గెలుపోటములు సహజమేనని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని రోల్‌మామడ యూత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఓటమికి గురైన క్రీడాకారులు మరిన్ని మెళుకువలు నేర్చుకొని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఇలాంటి పోటీలు ఎంతో దోహద పడతాయన్నారు. యువతను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడు ముందుంటానన్నారు. అనంతరం క్రీడల్లో విజయం సాధించిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో బోథ్ నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త జోగినిపల్లి సంతోష్ కుమార్ నిర్వహించే వృక్షార్చనలో గ్రామాల్లోని యువత పాల్గొనాలన్నారు. తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, తిరుమల్ గౌడ్, పాండు, తోట వెంకటేశ్, రాథోడ్ సురేందర్, సదానందం, బాపురెడ్డి, పండరి, భూషణ్, ఫయ్యాజ్, ఆడె శ్రీకాంత్ పాల్గొన్నారు.


విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే

సప్తాహానికి రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(బి)లో ఈనెల 16 నుంచి 23 వరకు నిర్వహించే సప్తాహం కార్యక్రమానికి రావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు శనివారం గ్రామస్తులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతీ రోజు సాయంత్ర 6 గంటలకు అన్నదానం, 8 గంటల నుంచి 10 గంటలకు వరకు ఆధ్యాత్మిక ప్రవచనలు, 23న చివరి రోజు మధ్యాహ్నం 12 గంటలకు నారాయణ్ మహరాజ్ ప్రవచనం ఉంటుందన్నారు.


ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామస్తులు

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: వృత్తి నైపుణ్య శిక్షణను సద్వి నియోగం చేసుకోవాలని తెలంగాణ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ న్యాయవాది మహ్మద్ గౌస్ అన్నారు. ఉర్దూ భవన్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు, యువతుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్, మగ్గం, బ్యూటీషియన్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, యువతులు స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. భవిష్యత్‌లో ఎలాంటి సహకారం కావాలన్న అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీఎండబ్ల్యూవో ప్రధాన కార్యదర్శి ఖలీల్, అమన్ ఫౌండేషన అధ్యక్షుడు అర్బాత్ ఖాన్, అబ్దుల్ ఖయ్యుం, అబ్దుల్ రజక్, రఫీక్, ఫయాజ అహ్మద్ షా, షకీల్ పాల్గొన్నారు.

క్రీడలతో పోటీతత్వం


క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న గోక గణేశ్‌రెడ్డి

తలమడుగు: యువతలో క్రీడలతో పోటీతత్వం పెరుగుతుందని మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దేహగమ గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమురం భీం చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు వ్యాసనలకు దూరంగా ఉండాలన్నారు. ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా గెలుపు కోసం ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, వెంకన్న యాదవ్, మాధవరావు, రాజమల్లు, పోచ్చన్న, నాజు అనిల్, గ్రామస్తులు, తరులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళా దినోత్సవం విజయవంతం చేయండి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

తలమడుగు: వచ్చే నెల మార్చి 8న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గణేష్ కోరారు. శనివారం శ్రామిక మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు, వేతనం అందించాలన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు మనోజ్, జ్ఞానేశ్వర్, పోచన్న, కేశవ్, రాము, జనక్ పటేల్, అశోక్, నీలిగిరి లక్ష్మి, రఘునాథ్, గోవిందరావు, హన్మంత్ పాల్గొన్నారు.

ఆలోచన అదిరింది


సాధారణంగా గ్రామాల్లో వేసే అంతర్గత సీసీరోడ్లకు క్యూరింగ్ కోసం కట్టలు ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం నీరు పోస్తుంటారు. కాని కప్పర్ల గ్రామంలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డుకు క్యూరింగ్ కోసం కాంట్రాక్టర్ వినూత్నంగా ఆలోచించాడు. క్యూరింగ్ కోసం ప్రత్యేక పైప్ లైన్ వేసి స్పింక్లర్‌ల ద్వారా నీటిని అందిస్తున్నాడు. అటువైపు వెళ్తున్న గ్రామస్తులు ఆలోచన అదిరిందని అంటున్నారు. - తాంసి